# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 26 ఆగస్టు, 2026 | పేజీలు :08


# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/పెగడపల్లి** : ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పెగడపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఆయన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా సుమారు రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య పరిరక్షణ అందుతుందని, ఈ నూతన భవనంతో పిల్లలకు మరిన్ని మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్ గౌడ్, తహశీల్దార్ నిజామొద్దీన్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,సర్పంచ్ ఓరుగల అరుణ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి, అధికారులు, ప్రజాప్రతినిధులు,

తరువాయి 2లో...

# స్మార్ట్‌కార్డులతో పారదర్శకంగా సరుకుల పంపిణీ

**ప్రజా-పక్షం/జమ్మికుంట** : చౌక దుకాణాల ద్వారా సరుకుల పంపిణీలో పారదర్శకత పాటించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం గన్నేరువరం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్‌లో రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు మరింత పారదర్శకంగా సులభంగా సరుకుల పంపిణీ జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. రేషన్ కార్డులు లేని కుటుంబాలు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం తహసీల్దార్ ఇప్ప నరేందర్, సర్పంచ్ లచ్చినర్సు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రఘు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కు ఉపేందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కటుకం తిరుపతి, పార్టీ నాయకులు అలువాల కోటి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, చింతల శ్రీధర్ రెడ్డి, కూన చంద్రశేఖర్, తిప్పర్తి పరిపూర్ణచారి, జెల్ల రాజేశ్వరి, జె.మహేందర్, నవీన్, డి.మల్లయ్య, సంపత్ రెడ్డి, కర్నె చంద్రయ్య, శ్రీనివాస్, బద్దం సంపత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, అంజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





# కచ్చితత్వంతో భూముల రీ సర్వే

## కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల** : భూ భారతి కింద భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లిలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో భూముల రీ సర్వే పనులు కొనసాగుతుండగా, మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే యంత్రంతో వివరాలు ఎలా తీసుకుంటారో పరిశీలించి.. అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దు సర్వే పూర్తి అయిందని, ప్రస్తుతం ప్రభుత్వ భూముల సర్వే కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో సర్వేపై రైతులకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు. భూముల వివరాలను పూర్తి కచ్చితత్వంతో నమోదు చేయాలని స్పష్టం చేశారు.

**బోర్ వెల్ రీచార్జ్ పనుల పరిశీలన...** గంభీరావుపేట మండలం గజ సింగవరంలో గ్రామ బోర్ వెల్ వద్ద రీచార్జ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. గ్రామంలో ఉన్న రైతులు, గృహ నిర్మాణదారులు బోర్ వెల్ రీచార్జ్ పనులు చేపట్టేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, ఏడీ సర్వే శ్రీనివాస్, ఎంపీడీఓ రాజేందర్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

**విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, స్టోర్ రూమ్ పరిశీలించి, తరగతి గదులు, వసతి, తదితర అంశాలపై వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా

తరువాయి 2లో..

# కార్మికులను పట్టించుకోని కేంద్రం

## మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్




**కామారెడ్డి :** కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేదని, కార్మిక రంగాన్ని పట్టించుకోవడం లేదని కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ విమర్శించారు. అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. ఎఐటియుసి కామారెడ్డి జిల్లా నాల్గవ మహాసభలు మంగళవారం కామారెడ్డి పట్టణం రోటరీ క్లబ్‌లో జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్.బాలరాజు, ఉమారాణి శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా బాల్ రాజు జెండావిష్కరించారు. అనంతరం ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పి.బాలరాజు అధ్యక్షతన మహాసభలు ప్రాంభమయ్యాయి. సభలో కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో నిత్యావసర రోజు రోజుకు పెరుగుతుండడం వల్ల నిరుపేద కార్మికులు బతికే పరిస్థితులు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పని భద్రత కల్పించడం లేదని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘం ఎఐటియుసి అని ఉమారాణి శ్రీనివాస్ అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుంటానని హామీనిచ్చారు. అనంతరం బాలరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అంబానీ, అదానీకి కేంద్రం కట్టబెడుతోందని, బతకడానికి కనీస వేతనం లేక కార్మికుడు కార్మికుడుగానే మిగిలిపోతున్నారన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం మేల్కోకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలను కలుపుకొని దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎఐటియుసి నాలుగవ రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 6 నుండి 8 వరకు కరీంనగర్ పట్టణంలో జరగనున్నాయని, 6న భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి బాలరాజ్, జిల్లా అధ్యక్షులు ఎస్ బాలరాజ్, ఉపాధ్యక్షులు దశరథ్, లక్ష్మణ్, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కచ్చితత్వంతో భూముల రీ సర్వే

(మొదటిపేజీ తరువాయి)

తరగతి గదుల నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న టాయిలెట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి, వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టి, జియో గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. సందర్శనలో సర్పంచ్ మల్లుగారి పద్మ, పంచాయితీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈఈలు అన్వర్, సుమలత, ఎంపీడీఓ రాజేందర్, జీసీడీఓ పద్మజ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## ఎరువుల దుకాణాల్లో ఎడిఎ ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఎరువుల దుకాణాలలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.అంజని మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా దుకాణాలలోని ఎరువుల రిజిస్టర్లను,ఈపాస్ మెషీన్లను, గ్రౌండ్ బ్యాలెన్స్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ అంజని మాట్లాడుతూ డీలర్లందరూ ఎరువులను తప్పనిసరిగా ఫర్టిలైజర్ యాప్ (ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్) ద్వారా మాత్రమే విక్రయాలు జరపాలని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణదారులు ఎరువుల రిజిస్టర్లు, ఇతర రికార్డులను ఖచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా, రైతులు కూడా కేవలం లైసెన్స్ ఉన్న అధికారిక డీలర్ల వద్ద మాత్రమే యాప్ ద్వారా బుక్ చేసుకుని ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి జె.అనుష ఉన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

తదితరులు పాల్గొన్నారు.

**మంత్రికి రాఖీలు కట్టిన బాలికలు**

కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ బాధ్యత అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలను ఆయన సందర్శించి, మౌలిక వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా ముచ్చటించి కళాశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రధానంగా మరుగుదొడ్లు, స్టోర్ రూమ్, అదనపు తరగతి గదుల అవసరాన్ని మంత్రికి వివరించారు. దీనిపై ఆయన వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో విద్యనభ్యసించేలా అవసరమైన నిధులు మంజూరు చేసి, సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సందర్శన అనంతరం కళాశాల విద్యార్థులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సులోచన, ఎస్ఓ మీనాక్షి, కళాశాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**బాధిత పాత్రికేయ కుటుంబాన్ని ఓదార్చిన మంత్రి**

మండల కేంద్రానికి చెందిన పాత్రికేయుడు మాసూరి నాగరాజు తల్లి సుశీల మృతి పట్ల రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన బాధిత కుటుంబ సభ్యులను నేరుగా కలిసి పరామర్శించారు. సుశీల చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు హరి రామకృష్ణ, పార్థసారధి, శ్రీనివాస్, నాగరాజులను ఓదారుస్తూ తమ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మాజీ జెడ్పీటిసి కాసుగంటి రాజేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి, సంది మల్లారెడ్డి, కర్ర భాస్కర్ రెడ్డి, పూసాల తిరుపతి, తడగొండ రాజు, ఉప సర్పంచులు బత్తుల ప్రదీప్, కుంచె రాజేందర్, మాజీ సర్పంచ్ రవి నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం, డ్రైనేజీపై ప్రత్యేక దృష్టి

### కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత

**ప్రజాపక్షం/కోరుట్ల :** కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ తిరుమల వసంత, వైస్ చైర్మన్ షాహెద్ ఉల్ అహద్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కౌన్సిల్ ముందుంచిన 8 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కౌన్సిల్ సభ్యులు కోరారు. దీనిపై స్పందించిన చైర్‌పర్సన్ వసంత తిరుమలతో పాటు కౌన్సిల్ సభ్యులు, ప్రస్తుత వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని అన్ని వార్డుల్లో మురికి కాలువలను శుభ్రం చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మోర్తాడ్ లక్ష్మీ నారాయణ కౌన్సిలర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి ద్వారా ఆధారపడకుండా అమృత్ స్కీం ద్వారా పట్టణ ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా మంచినీటిని అందుబాటులోకి తేవాలని కోరారు. అదే విధంగా పట్టణం



నుండి వెలుపడే తడి, పొడి చెత్తాలకు సంబంధించి చేసేటటువంటి పనులను డంపింగ్ యార్డ్‌ను బయోమైనింగ్‌లను కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పరిశీలించాలని దాని యొక్క పూర్తి సమాచారం సభ్యులందరికీ తెలియజేయాలని పట్టణంలో 40 ఫీట్ల రోడ్లను కాపాడాలని మున్సిపల్ కమిషనర్ వి. రాఘువేంద్రను కోరడం జరిగింది. ఇటీవల వర్షాలు కురిసిన సందర్భంగా అంబేద్కర్ నగర్లో సంజీవయ్య నగర్‌లో, మోమిన్‌పురాలో, సాయిరాంనగర్‌లో, మాదాపూర్‌కాలనీ వెంకట సాయి నగర్‌లో, రోడ్లన్నీ గుంతలుగా ఉన్నందున అత్యవసరంగా మొరం వేయించాలని కోరినారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వసంత తిరుమల, వైస్ చైర్మన్ షాహెద్ ఉల్ అహద్, మున్సిపల్ కమిషనర్ వి.రాఘవేంద్ర, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, డిప్యూటీ ఈఈ, మేనేజర్, టీపీఓ, ఏఈ, జేఏఓ, ఆర్ఓ, ఎస్ఐతో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్కరకు రాని ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య కార్డులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య కార్డులు ఒమేగ హాస్పిటల్, స్టార్ హాస్పిటల్ హైదరాబాద్, కిమ్స్ హాస్పిటల్‌లలో అనుమతించడం లేదని టీఎన్జీవోల కేంద్ర సంఘం మాజీ కార్యదర్శి ఎంఏ హమీద్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాస్పిటల్స్ యాజమాన్యాలు ఇప్పటికి మాకు ఎలాంటి గైడెన్స్ రాలేదని ఉద్యోగ,పెన్షనర్ల ఆరోగ్య కార్డులను అనుమతించక పోవడం చాల బాధకరమని, ఉద్యోగుల హెల్త్ స్కీం క్రింద వైద్యసేవలు అందక చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చెల్లించాలని, జూన్, 2026 నుండి ఉద్యోగుల ద్వార హెల్త్ స్కీం కింద 1.50% వాట వసూళ్లు చేస్తున్న ప్రభుత్వం జూన్, 2026 నుండి ఇప్పటి వరకు సరియైన వైద్యం అందక చనిపోయిన పెన్షనర్లకు, ఉద్యోగులకు మరియు వారి డిపెండెంట్లకు కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియ చెల్లించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం హాస్పిటల్ యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు జారీచేయాలని అలాగే స్పష్టమైన విధి విధానాలు రూపొందించలని లేని పక్షంలో రాష్ట్ర ఉద్యోగ జైంట్ యాక్షన్ కమీటీ పిలుపు మేరకు తేదీ 27రోజున జరిగే మహా ధర్న ద్వార ప్రభుత్వాన్ని దిగ్భందించి మా డిమాండ్లు సాధించుకుంటామని తెలిపారు.

## అథ్లెటిక్స్ పోటీల్లో బాలికల సత్తా!

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సుల్తానాబాద్‌లో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో అంతర్గాం మండలం కస్తూర్బాగాంధీ బాలికల కళాశాల విద్యార్థినిలు సత్తా చాటారు. అండర్18 విభాగంలో టి.మానవీత 100 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం, లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానం, ఒక కిలోమీటర్ రన్నింగ్‌లో ద్వితీయస్థానం సాధించగా, జి.అక్షిత ఒక కిలోమీటర్ రన్నింగ్‌లో ప్రథమ స్థానం, 200 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం, లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం సాధించారు. ఈనెల 26, 27వ తేదీల్లో హనుమకొండలో జరగనున్న 12వ జూనియర్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వీరిద్దరూ ఎంపికైనట్లు పెద్దపల్లి అథ్లెటిక్స్ సెక్రటరి కె.గట్టయ్య తెలిపారు. విజేతలను కళాశాల ఎస్‌వోపి కల్పన, పీఈటీ కె.మౌనిక, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## అంగన్‌వాడీ పోస్టులకు 175 దరఖాస్తులు

**ప్రజాపక్షం/రాయికల్ :** జగిత్యాల జిల్లారాయికల్ మండలంలో 10 అంగన్వాడీ పోస్టులు ఖాళీ ఉన్నాయి. ఈ మేరకు రాయికల్ మండలానికి 175 ఆన్‌లైన్ దరఖాస్తులు వచ్చినట్లు సీడీపీవో జయప్రద మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా నోటిఫికేషన్ వివరాలను సూపర్‌వైజర్లు అనూహ్య, పద్మావతి, రాధలు సంబంధిత మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలలో ప్రదర్శిస్తారని, సర్పంచుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శులకు నోటిఫికేషన్ కాపీని అందజేసి ముఖ్య తేదీలను స్పష్టంగా తెలియజేస్తారని ఆమె పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 05 వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఐసీడీఎస్ జగిత్యాల కార్యాలయం లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు.వెరిఫికేషన్‌కు వచ్చేటప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన అన్ని సర్టిఫికెట్లకు ఒక ఒరిజినల్ సెట్, ఒక జిరాక్స్ సెట్‌పై గెజిటెడ్ అధికారి సంతకం, స్టాంప్ వేయించుకుని తీసుకురావాలని ఆమె తెలిపారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ప్రజాపక్షం/వీర్నపల్లి :** మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్లారెడ్డిపేట సిఐ ఓ.వెంకటేష్ పర్యవేక్షణలో, వీర్నపల్లి ఎస్ఐ వేమలు లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిషేధిత గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని మంగళవారం పట్టుకున్నారు. పోలీసులు తెలపిన వివారాల ప్రకారం అనుమానాస్పదంగా ఉన్న చవాన్ విజయ్ కుమార్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, 80 గ్రాములు గంజాయి లభించిందని, అలాగే గంజాయికి ఉపయోగించే ఆరు ఖాళీ పేపర్ రోల్స్, ఒక మోటర్ సైకిల్, మొబైల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై వీర్నపల్లి స్టేషన్‌లో కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి, ఇతర మత్తు పదార్థాల గురించి ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు తెలియజేయాలని, గంజాయి అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

## సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** పేదలపై విద్యుత్ భారాన్ని తగ్గించడం తద్వారా కర్బన ఉద్గరాలు, వాతావరణ కాలుష్యాన్ని నివారించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని తీసుకొచ్చిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. జైవిక్ కంపెనీ భాగస్వామ్యంలో తెలంగాణలో ఈ పథకాన్ని అమలు చేయడానికి మారుతి ఏజెన్సీస్ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. మారుతి ఏజెన్సీస్ నిర్వాహకుడు తిప్పారపు ఆంజనేయులు ఆ సంస్థ ప్రతినిధులు దేవోజు వెంకటరమణాచారి, తిప్పారపు రవివర్మలతో కలిసి ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకం పోస్టర్‌ను మంగళవారం ఇక్కడ ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2027 మార్చి నాటికి దేశంలోని కోటి కుటుంబాలకు సౌర విద్యుత్ అందించే లక్ష్యంతో కేంద్రం పని చేస్తుందని తెలిపారు. ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్ టాప్ సోలార్ స్కీమ్‌గా ఆయన అభివర్ణించారు. ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి సగటున రూ.77,800 సహాయం అందుతుందని అన్నారు. ఒక కిలో వాట్ వరకు రూ.30 వేలు, రెండు కిలో వాట్లకు రూ.60 వేలు, మూడు కోలో వాట్లకు 78 వేల సబ్సిడీ లబ్దిదారులకు లభిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా తమ గృహాలకు అవసరమైన విద్యుత్‌ను వాడుకొని మిగిలిన విద్యుత్‌ను లబ్దిదారులు డిస్కంలకు విక్రయించడం ద్వారా ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ పథకానికి సంబంధించిన వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన మారుతి ఏజెన్సీస్ నిర్వాహకులను కోరారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయండి

**ప్రజాపక్షం/కరీంనగర్ :** ప్రతి ఒక్కరూ బాధ్యతగా మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నార్కోటిక్స్ జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో డ్రగ్స్‌తో కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తరచుగా హాస్టల్‌లను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి డిపార్ట్‌మెంట్ షెడ్యూల్ ప్లాన్ చేసుకొని పాలిటెక్నిక్, ఇంటర్, డిగ్రీ కాలేజీల్లో శిబిరాలు నిర్వహించాలని పేర్కొన్నారు. సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. తరచుగా హాస్టల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. డిడిబ్ల్యుఓ సరస్వతి మాట్లాడుతూ విద్యా సంస్థల్లో వారానికి మూడుసార్లు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డి అడిక్షన్ సెంటర్‌ను త రచుగా సందర్శిస్తూ అక్కడకు వచ్చినవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్, విద్య, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఐఎన్‌టియుసి నేషనల్ సెక్రటరీ బాబర్ సలీం పాషా హామీ

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ ప్రాంతంలోని రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఐఎన్టీయూసీ నేషనల్ సెక్రటరీ బాబర్ సలీం పాషా హామీ ఇచ్చారు. మంగళవారం రామగుండంలోని ఎన్టీపీసీలో బాబర్ సలీం పాషా ఐఎన్టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నీరటి శంకర్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ రైస్ మిల్ కార్మిక నాయకులు కలిసి, కార్మికుల సమస్యలపై రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న తక్కువ జీతభత్యాలు, అధిక పని గంటలు, పని ఎదురవుతున్న ఇబ్బందులు, కార్మిక హక్కుల అమలు తదితర సమస్యలను బాబర్ సలీం పాషా దృష్టికి కార్మిక నాయకులు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ప్రాంతానికి చెందిన రైస్ మిల్ కార్మిక నాయకులు పురం హరికిషన్ రావు, వేగోళం శంకర్ గౌడ్, చొప్పరి శ్రీనివాస్, పోషవేణి బాలకిషన్, రెడ్డి ఐలయ్య, చొప్పరి వెంకటేష్, కంకణాల మహేష్, రైస్ మిల్ కార్మిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు సిఆర్ఆర్‌టి వరం

## కరీంనగర్ మెడికవర్ వైద్యులు




**ప్రజాపక్షం/జగిత్యాల:** ప్రాణాపాయ స్థితిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న, మూత్రపిండాల పనితీరు తీవ్రంగా దెబ్బతిన్న రోగులకు కంటిన్యూస్ రీనల్ రీప్లేస్‌మెంట్ ట్రీట్‌మెంట్ (సీఆర్ఆర్‌టీ) ఆధునిక ప్రాణ రక్షక చికిత్సగా నిలుస్తోందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. సాధారణ డయాలసిస్‌ను తట్టుకోలేని అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులకు సీఆర్ఆర్‌టీ ఆశాకిరణంగా మారుతోందని పేర్కొన్నారు. బుధవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో సీఆర్ఆర్‌టీ యంత్రం పనితీరు, వినియోగం, ప్రయోజనాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వైద్యులు మాట్లాడారు. తీవ్ర అనారోగ్యంతో ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగుల్లో మూత్రపిండాల పనితీరు అకస్మాత్తుగా దెబ్బతినే అవకాశం ఉంటుందని, అలాంటి సమయంలో సాధారణ డయాలసిస్ చేయడం కొంత మంది రోగులకు ఇబ్బందికరంగా మారుతుందని తెలిపారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సీఆర్ఆర్‌టీ కీలకంగా పనిచేస్తుందని వైద్యులు వివరించారు. ఈ అత్యాధునిక విధానం ద్వారా రోగికి అవసరమైన బీపీ మందులను కొనసాగిస్తూనే 24 గంటలపాటు నిరంతరాయంగా డయాలసిస్ నిర్వహించవచ్చని వారు చెప్పారు. ఫలితంగా శరీరంలోని వ్యర్థ పదార్థాలు, విషతుల్యాలు, అదనపు ద్రవాలు క్రమంగా తొలగిపోవడంతో రోగిపై శారీరక ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు.సీఆర్ఆర్‌టీ చికిత్స ద్వారా గుండె, ఊపిరితిత్తులు, కాలేయం వంటి కీలక అవయవాలపై అదనపు భారం పడకుండా కాపాడటంతో పాటు అవి తిరిగి సాధారణ స్థితికి చేరుకునే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. రోగి పరిస్థితికి అనుగుణంగా నిరంతరాయంగా చికిత్స అందించడం ఈ విధానం ప్రత్యేకత అని తెలిపారు. ముఖ్యంగా బహుళ అవయవాల పనితీరు దెబ్బతిన్న రోగుల చికిత్సలో సీఆర్ఆర్‌టీ ఎంతో కీలకంగా మారిందన్నారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో సీఆర్ఆర్‌టీ యంత్రాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఇప్పటివరకు పలువురు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులకు మెరుగైన చికిత్స అందించామని వైద్యులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో సరైన వైద్యం అందించడంతో పాటు నిపుణుల పర్యవేక్షణలో ఆధునిక వైద్య సాంకేతికతను వినియోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల్లో సీఆర్ఆర్‌టీ చికిత్సపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచించారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా నిపుణులైన వైద్యులను సంప్రదిస్తే రోగిని కాపాడే అవకాశాలు మరింత పెరుగుతాయని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, చంద్రశేఖర్, మహేష్, అబ్దుల్ వకీల్, తదితరులు పాల్గొన్నారు

# ఎంపి ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరంకేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ మేరకు లింగారెడ్డి మాట్లాడుతూ రైతుల చిరకాల కల పసుపు బోర్డు సాధించిన ఘనత ధర్మపురి అరవింద్‌దేనని అన్నారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్,బూత్ అధ్యక్షులు కిరణ్, నాయకులు శేఖర్, భూమేష్, సాగర్, నవీన్, గంగాధర్, శశి, మల్లేష్, పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/ధర్మపురి:** ధర్మపురి మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సాయిని శ్రీనివాస్‌ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి కొత్త సురేష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సాయిని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.కొత్త సురేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఐక్యత,సంక్షేమం,అభివృద్ధికి నూతన అధ్యక్షుడు కృషి చేయాలని సూచించారు.సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సభ్యుల సమస్యలను పరిష్కరిస్తూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం రాష్ట్ర మహాసభ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అందరి సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానన్నారు.

# యూరియా అక్రమ విక్రయాలపై కొరడా

## ఎరువుల లైసెన్స్ సస్పెన్షన్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ములారంపూర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర్ ఫెర్టిలైజర్ షాపులో యూరియా బుకింగ్ యాప్, ఈ పోస్ విక్రయాల వివరాల్లో వ్యత్యాసాలను వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. దీంతో కోరుట్ల ఏ డి ఏ డి.రమేష్ ఆదేశాల మేరకు ఎరువుల లైసెన్స్‌ను సస్పెండ్ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ఆకు రాజకుమార్ మంగళవారం తెలిపారు. అందుకు సంబంధించిన సస్పెండ్ కాపీని షాప్ నిర్వాహకునికి అందజేసినట్లు ఆయన తెలిపారు.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఈ పోస్ విక్రయాలు,స్టాక్ అమ్మకాల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని,ఎవరైనా అక్రమాలకు పాల్పడితే లైసెన్సులు రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ హెచ్చరించారు.

# అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి

## జువ్వాడి నర్సింగరావు

**ప్రజపక్షం/కోరుట్ల:** తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు హైదరాబాదులోని ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఇందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగానే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు.

# ప్రయాణం నరకమాయే నేతల మాటలు నీటి మూటలాయే



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మెట్పల్లి ఖానాపూర్ వెళ్లే మార్గమధ్యలోని మొగిలిపేట గ్రామంలో ప్రధాన రహదారి గుంతలమయమై మోకాలు లోతు నీరు నిలిచి ప్రయనించాలంటేనే వాహనదారులను భయానికి గురిచేస్తుంది.నాలుగైదు సంవత్సరాలుగా తాత్కాలిక మరమ్మత్తులతోనే మమ అనిపించడంతో వర్షాలు ఇలా కురిస్తే అలా పెద్ద పెద్ద గుంతలుగా మారి ప్రయనించాలంటేనే నరకయాతనే ఎదురవుతుంది. నేతలు గుంతల మయమైన రహదారిని సందర్శించడం శాశ్వత పరిష్కారం చూపుతామంటూ వెళ్లడమే తప్ప ప్రయాణికుల ఇబ్బందులను గ్రామస్తుల ఆవేదనను పట్టించుకునే కరువు అవడంతో నేతల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి.ఆర్ అండ్ బి అధికారులు దృష్టి సారించి పరిష్కారం చూపాలి సర్పంచ్ గోల్కొండ కళా రమేష్మొగిలిపేట గ్రామంలో కిలోమీటర్ మేరా రహదారి గుంతలమై గ్రామస్తులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో రెండుసార్లు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి అధికారులకు విన్నవించామని,ఆర్ అండ్ బి అధికారులు నిధులు కేటాయించి బీటీ రోడ్డు నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నామన్నారు.

# అనారోగ్య జంతువుల మాంసం విక్రయిస్తే చర్యలు



**ప్రజాపక్షం/ధర్మపురి:** ధర్మపురి ప్రాథమిక పశువైద్య కేంద్రంలో మంగళవారం పశు వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో మాంసం విక్రయదారులతో సీఐ ఎల పాటి రాం నరసింహారెడ్డి,మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్యాల గంగాధర్‌తో కలిసి అవగాహన సమావేశం నిర్వహించారు.అనారోగ్యంతో ఉన్న లేదా చనిపోయిన జంతువుల మాంసాన్ని విక్రయించరాదని పశువైద్య సహాయ సర్జన్ డాక్టర్ వేణుగోపాల్ సూచించారు. జంతువులను వధించే ముందు,అనంతరం తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యకరమైన మాంసాన్ని మాత్రమే విక్రయించాలని తెలిపారు.సీఐ రాం నర్సింహారెడ్డి మాట్లాడుతూ మాంసం విక్రయదారులు ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,నాణ్యత కలిగిన సురక్షితమైన మాంసాన్ని మాత్రమే విక్రయించాలని సూచించారు.మాంసం విక్రయదారులు మున్సిపల్ వెండర్ లైసెన్స్ పొందడంతో పాటు పరిశుభ్రత, ఆహార భద్రత నిబంధనలు పాటించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ సూచించారు.మాంసం వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడవేయకుండా నిబంధనల ప్రకారం పారవేయాలని తెలిపారు.ప్రజారోగ్యం,జంతు సంక్షేమం,జూనోటిక్ వ్యాధుల నివారణకు పశుసంవర్ధక,పోలీస్,మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ

## ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అనిల్



**ప్రజాపక్షం/కోరుట్ల :** కోరుట్ల పట్టణంలోని 26వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు నూతన యూనిఫాంల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అనిల్ హాజరై, అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు నూతన ఉచిత యూనిఫామ్లను చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అనిల్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పిస్తోందని అన్నారు. అందులో భాగంగానే నేడు ఉచితంగా నూతన యూనిఫామ్ల పంపిణీ చేపట్టడం జరిగిందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు ఉచిత విద్యా సామగ్రి, దుస్తులను అందిస్తున్నందున,తల్లిదండ్రులందరూ ఈ సదవకాశాన్ని గుర్తించి తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వాణి,శారద ,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గ్రామంలో ప్రతి ఒక్కరు చట్టం నాటి పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని గుండంపల్లి గ్రామ సర్పంచ్ డప్పుల పద్మ నరసయ్య అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టగా చెట్లను నాటారు.పాల్గొన్న వారిలో సర్పంచ్ డప్పుల పద్మ నరసయ్య, ఉపసర్పంచ్ జగ్గుల గంగాధర్, రేంజ్ ఆఫీసర్ షౌకత్ అలీ, డిఆర్ఓ మౌనిక రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కవిత ప్రధానోపాధ్యాయులు చంద్రప్రకాష్,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్,విద్యార్థులు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పంటలపై అవగాహన

**ప్రజాపక్షం/బీర్పూర్:** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల స్థానిక రైతు వేదికలో వ్యవసాయ అధికారి నీల తిరుపతి ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో మండలంలోని రైతు సోదరులకు ప్రకృతి వ్యవసాయం మరియు పలు పంటలపై సమగ్ర సస్యరక్షణ నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ పాల్గొని రైతులకు ప్రకృతి వ్యవసాయం అవసరాలను తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు వ్యవసాయం చేసినట్లయితే నేల ఆరోగ్యం బాగుపడుతుందని రైతుల ఆరోగ్యాలు మెరుగుపడతాయని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించబడుతుందని రైతులకి సూచించారు. అవసరం ఉంటేనే తక్కువ సాంద్రత గల పురుగుమందుల పిచికారి చేసుకోవాలి పలు సంక్షేమ పథకాలను ఎఫ్ఎఫ్ఎస్ బుకింగ్ యాప్ పైన కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నీల తిరుపతి, శ్రీనివాస్,టెక్నికల్ ఏవో, ఏఈఓ వి.శిరీష, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు హర్ష కోట రాజగోపాల్ రావు, స్థానిక గ్రామ సర్పంచ్ హరీష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/ముత్తారం :** పంటల సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, జీవ ఎరువులు,ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి జే.అనుష రైతులకు పిలుపునిచ్చారు. అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మైదంబండ రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులపై ఆధారపడటం తగ్గించి, ప్రకృతి సిద్ధమైన పద్ధతుల వైపు మళ్లాలని కోరారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమానికి రైతులు తప్పనిసరిగా హాజరు కావాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలతో రైతులు తమ వ్యవసాయ సంబంధిత సందేహాలను నివృత్తి చేసుకోవడంతోపాటు ఇతర రైతుల అనుభవాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర అంశాలపై అవగాహన పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బి.శశిధర్ పాటు రైతులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ నూతన కమిటీ నియామకాలు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ నియామక పత్రాన్ని పట్టణ కమిటీ అధ్యక్షులు సూరదేవరాజుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అందజేశారు. ఈ కమిటీలో ఇద్దరు ఉపాధ్యక్షులు, నలుగురు ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు కార్యదర్శులు, 9 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారికి సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా నియమితులైన పట్టణ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని వారికి సూచించారు.

# మొక్కలు నాటి సంరక్షిస్తే, అవి ప్రాణవాయువును అందిస్తాయి

## మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మొక్కలు నాటి సంరక్షిస్తే అవి స్వచ్ఛమైన ప్రాణవాయువును అందిస్తాయని సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ కళ చక్రపాణి అన్నారు. మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ ఆధునిక కాలంలో వివిధ రకాల కాలుష్యాల కారణంగా పర్యావరణం దెబ్బతింటున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాకాలంలో మొక్కలు వేగంగా అభివృద్ధి చెందేందుకు అనుకూలమైన సమయమని అన్నారు. మున్సిపల్ నర్సరీల్లో పెంచిన మొక్కలను ప్రజలకు పంపిణీ చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, కౌన్సిలర్లు ఎర్రం శంకర్, బొద్దుల శ్రీనివాస్, బైరి విజయనిర్మల, అడిచర్ల సాయి, కోఆప్షన్ సభ్యులు, జిందం చక్రపాణి, రాములు,అన్నారం శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థుల పాలిట శాపమా వరమా?





## మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థుల పాలిట శాపమా వరమా అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పెద్దపెల్లి మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు పిలుపు మేరకు ఫీజు బకాయి, బిజెపి లడాయి ఫీజు రియంబర్స్ మెంట్ కింద ప్రభుత్వం 15,000 వేల కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని వైశ్యభవన్‌లో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు.ఈసమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు చేపట్టిన ఫీజు బకాయి బిజెపి లాడాయి కార్యక్రమాన్ని నిర్వహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం వలన బిజెపి పార్టీ ఆఫీసులోనే రెండు రోజుల నిరసన వ్యక్తం చేయడం జరిగింది అని అన్నారు. ఈ పత్రిక సమావేశములో బిజెపి ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, బిజెపి జిల్లా పదాధికారులు శనిగరపు రమేష్, గర్రెపల్లి నారాయణస్వామి, కామనీ రాజేంద్రప్రసాద్, వేల్లంపల్లి శ్రీనివాస్ రావు, ఎల్లంకి రాజు, మాట నర్సింగం, చాత రాజు రమేష్, జంగ చక్రధర్ రెడ్డి,కొమ్ము తిరుపతి యాదవ్, నాగుల మల్యాల తిరుపతి, పర్స సమ్మయ్య, పల్లె ఓదెలు, భూషణవేణి శ్రీనివాస్, కంకణాల జ్యోతిబసు, కకోయల్కర్ నాగరాజు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు చేపట్టిన 48 గంటల దీక్షకు మద్దతుగా మంగళవారం సుల్తానాబాద్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సొదరి మహేందర్ , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.15,000 కోట్ల ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్,మండల ప్రధానకార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండే శంకరయ్య, యువ మోర్చా అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులు మల్క భాగ్యలక్ష్మి ,ఓబీసీ మోర్చా అధ్యక్షులు వడ్లకోండ మహేష్ గౌడ్, నాయకులు తీగల అశోక్ గౌడ్, బండారి లత, నల్లవెల్లి శంకర్, ఆకుల శ్రీనివాస్ , దాసరి వెంకటేష్, కనుకుంట్ల జోగేందర్, వడ్ల కొండ శశివర్ధన్, దాసరి పూర్ణ చందర్, ఆగండ్ల శంకర్, నూనె మహేష్ పటేల్,కరెంగుల హరీష్,సుబ్బని సురేష్,ఆకుల లక్ష్మణ్,నేరెళ్ల శ్రీనివాస్,సాయి ఈర్ల ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఘనంగా 'వనమహోత్సవం

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వనమహోత్సవంలో భాగంగా మాస్ ప్లాంటేషన్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు ఉత్సాహంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

దర్యాపూర్‌లో.. దర్యాపూర్ గ్రామంలో నిర్వహించిన మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో సర్పంచ్ రాపెల్లి రాజయ్య, ఉపసర్పంచ్ కలవేన సమ్మక్క శేరాలు పాల్గొన్నారు. గ్రామంలోని ఖాళీ స్థలాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంద మంజుల మహేందర్, దొడ్ల కమల కిషన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, గ్రామస్తులు సల్ల సతీష్, గట్టయ్య, రాజయ్య, మహేందర్, పంచాయతీ సిబ్బంది ఓదేలు, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



హరిపురంలో.. మండలంలోని హరిపురం గ్రామంలో సైతం వనమహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ మెంగని సమత తిరుపతి, ఉపసర్పంచ్ కూస తిరుపతి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీపీఓ భాస్కర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవ్య, టీఏ అంజన్న, మాజీ ఎంపీటీసీ లింగా భవాని సుధీర్, వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి, బండారి రవీందర్, రామంచ స్వరూప రాజేష్, గ్రామస్తులు గుర్రాల రాజయ్య, మునిగంటి సంపతి, సిబ్బంది రవి, లింగయ్య, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలి

## ఎంపిడిఒ లచ్చాలు



**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలని.వాటిని సంరక్షించాలని ఎంపీడీవో లచ్చాలు పిలుపు నిచ్చారు. మంగళవారం వన మహోత్సవం కింద మెగా ప్లాంటేషన్ లో భాగంగా మండలంలో 500 మొక్కలు నాటరు. ఈ సందర్భంగా ఎంపీడీవో లచ్చాలు లు మాట్లాడుతూ.. అడవులను అందరూ సంరక్షించాలని పిలుపు నిచ్చారు. దీంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని తెలిపారు. అడవులతోనే వర్షాలు కురుస్తాయని వివరించారు. అటవీ విస్తీర్ణం తగ్గడంతో వన్యప్రాణులు, పక్షుల మనుగడకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వన్యప్రాణులు ఇండ్లలోకి వస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, మండల అధికారులు, వార్డు మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్యసేవలను వినియోగించుకోవాలి

## ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎంజెలా అల్ఫ్రెడ్

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఆరోగ్యసేవలను వినియోగించుకోవాలని రాజన్నసిరిసిల్లా జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎంజెలా అల్ఫ్రెడ్ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని బొప్పాపూర్ ఉపకేంద్రాన్ని సందర్శించారు. సబ్ సెంటర్ అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, రికార్డుల నిర్వహణ, గర్భిణిలు బాలింతలకు చిన్నారులకు అందిస్తున్న ఆరోగ్యసేవలను పరిశీలించారు.ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్యసేవలు సకాలంలో అందేలా సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని డిఎంఎచ్ఒ సూచించారు. గర్భిణీల, ఆరోగ్యపరిక్షలు, టీకాలు, కుటుంబ సంక్షేమసేవలు ,సాధరణ వ్యాధులపై అవగాహణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.పరిశుభ్రత,బయోమెడికల్,వ్యర్థాలనిర్వహణ,అవసరమైన మందుల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారి నయంజహ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపిఎస్ విద్యార్థి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థి ఎం. అక్షిత్‌కుమార్ ప్రతిభ కనబరిచాడు.అండర్16 బాలుర లాంగ్‌జంప్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 26,27 తేదీల్లో హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అక్షిత్ కుమార్ పాల్గొననున్నాడు.విద్యార్థి ప్రతిభపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ రాణించి పాఠశాలకు,సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థికి శిక్షణ అందించిన కోచ్ సత్యంను అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునీత,మేనేజర్ శివ, పీఈటీలు సతీష్,జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/చందుర్తి :** మండలం లోని ఆశిరెడ్డి పల్లి గ్రామం లో లబ్ధిదారులకు మంగళవారం గ్రామ పంచాయితీ ఆవరణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసినట్లు గ్రామ సర్పంచ్ బొజ్జ మల్లేశం తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని , అందులో భాగంగానే పేదల ఆత్మగౌరవ ప్రతీక అయిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ అన్నారు.సన్న బియ్యం పంపిణీ చేస్తూ దేశం లోని అన్ని రాష్ట్రాలకు తెలంగాణా ప్రభుత్వం రోల్ మడల్ గా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమం లో జీపిఓ లత, వార్డు సభ్యులు , మహిళలు పాల్గొన్నారు

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు




**ప్రజాపక్షం/వీణవంక :** వీణవంక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటూ నినాదాలు చేస్తూ పర్యావరణ ప రిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు సూచించారు. పచ్చదనం పెంపొదించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవి, సుధాకర్, ప్రత్యేక అధికారి ఉప సర్పంచ్ మహేశ్, వార్డు సభ్యులు శ్రీకాంత్, కుమార్, కళ్యాణి భిక్షపతి, సమీళ్ల ఓరెమ్ అనూష అవినాష్, పస్తం కుమార్ దాసారపు కొమురయ్య, మోటం రాజు, ఇందిరా క్రాంతి పథకం సిబ్బంది, అధికారులు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, జీపీ సిబ్బందితోపాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెలి అనుబంధానికి రాఖీ

### నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** అన్నా చెల్లెలి అనుబంధానికి రాఖీ పౌర్ణమి ప్రతీక అని ఈ సందర్భంగా సోదరీమణులందరిని కలవడం సంతోషంగా ఉందని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. మంగళవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా బిగాల గణేష్ స్వగృహంలో ముందస్తుగా మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాలకి మెప్మా ఆర్‌పిల అధ్యక్షురాలు స్వర్ణలత, ఆర్‌పిలు మర్యాదపూర్వకంగా రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మెప్మా ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** అధికార పార్టీలో చేరకుండా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలో చేరడమంటే కాంగ్రెస్ వైఫల్యాలే నిదర్శనమని మాజీ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ అన్నారు. మంగళవారం నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 29వ డివిజన్ నాయకులు షేక్ మజీద్‌తో పాటు మహ్మద్ తాజ్, షేక్ సూఫియన్, షేక్ తోఫిక్, షేక్ మహబూబ్, షేక్ ముకీద్, అబ్దుల్ బషీర్‌తో పాటు సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. కండువా కప్పి బిగాల గణేష్ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. మాజీ మేయర్ దండు నీతూకిరణ్, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నగర అధ్యక్షులు సిర్ప రాజు, సుజిత్‌సింగ్ ఠాకూర్, చింతకాయల రాజు, జమాల్‌పూర్ రమేష్, అబ్దుల్ మతీన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## పాముకాటుతో ఒకరి మృతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఇంట్లో నిద్రిస్తున్న ఒకరిని పాము కాటు వేయగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఎడపల్లి మండలం అంబం గ్రామంలో సోమవారం తన ఇంట్లో గంగాకిషన్ నిద్రపోగా ఇంట్లోకి ప్రవేశించిన పాము అతడికి కాటు వేసింది. దీంతో వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు బోధన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించటంతో వెంటనే జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మంగళవారం మృతి చెందాడు. గంగాకిషన్ మృతితో అంబం గ్రామంలో విషాదం నెలకొంది.

## నిరుపేద చిన్నారుల పాలిట ఆశాజ్యోతి ధర్మపురి అరవింద్

### తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిరుపేద చిన్నారుల పాలిట ఆశాజ్యోతి ధర్మపురి అరవింద్ అని, వసుధైక కుటుంబకం స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. మంగళవారం అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పసి పిల్లల కుటుంబాలకు ఆర్థిక సహాయ పంపిణీ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ కార్యక్రమాలను అభినందించారు.

## కుంటాల రిసార్ట్స్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### కలెక్టర్ రాజర్షి షా

**ప్రజాపక్షం/ నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని కుంటాల జలపాతం సమీపంలో రూ.3.5 కోట్ల వ్యయంతో చేపట్టిన హరిత రిసార్ట్స్ అభివృద్ధి పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులు, బోటింగ్ పాయింట్ వద్ద పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటుపై తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పనులను నాణ్యతతో నిర్ణీత సమయంలోగా చేయాలని స్పష్టం చేశారు.

### వాగ్ధారిలో విజ్ఞాన భండాగారం..

మండలంలోని వాగ్ధారి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్యతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. పుస్తక పఠనంతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇదే క్రమంలో చెత్త సేకరణ ట్రాక్టర్‌ను ప్రారంభించి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు.



### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..

వాగ్ధారి గ్రామ సమీపంలో నిర్వహించిన 'వన మహోత్సవం' కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ నైతిక బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పంచాయతీ అధికారి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, పర్యాటక శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సులభతరంగా బాధితులకు రక్తదాన సేవలు

### యాప్‌లో రిజిస్ట్రరైతే అత్యవసరంలో రక్తం సరఫరా

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రక్తం కావలంటే ఇక వాట్సప్‌లో వెతకాల్సిన అవసరం లేకుండా సులభతరంగా బాధితులకు రక్తదాన సేవలనందిస్తున్నట్లు వైద్యో యాప్ నిర్వాహకులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుండె వైద్యనిపుణులు డాక్టర్ మిను స్పందన, గుండె శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ యాక్సిడెంట్, ఆపరేషన్ లేదా ప్రసవ సమయంలో అత్యవసరంగా రక్తం అవసరమైనప్పుడు డోనర్ కోసం సోషల్ మీడియాలో వెతకటం చాలా కష్టంగా ఉంటుందని ముఖ్యంగా అరుదైన బ్లడ్ గ్రూప్‌లకు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందన్నారు.ఈ సమస్యకు పరిష్కారంగా వైద్యో యాప్‌లో 'బ్లడ్ కనెక్ట్' సేవను ప్రారంభించారు. పేషంట్ యాప్‌లో బ్లడ్ గ్రూప్, అవసరమైన యూనిట్లతో బ్లడ్ రిక్వెస్ట్ అని పెట్టగానే, అదే బ్లడ్ గ్రూప్‌కు చెందిన రిజిస్ట్రర్ అయిన డోనర్లకు సమాచారం వెళుతుందన్నారు. స్పందించిన డోనర్ వివరాలను పేషంట్‌కు అందిస్తామన్నారు. బ్లడ్ కనెక్ట్‌పేషెంట్లకు పూర్తిగా ఉచితంగా ఒక సామాజిక సేవగా అందిస్తున్నామన్నారు. వైద్యోలో డాక్టర్ అపాయింట్‌మెంట్స్, డాక్టర్ సెర్చ్‌తో పాటు హోమ్ హెల్త్‌కేర్, ఫిజియోథెరపీ నర్సింగ్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. సమావేశంలో ఆపరేషన్ మేనేజర్ డాక్టర్ మోనిష్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ వంశీ పాల్గొన్నారు.




## ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు నాణ్యమైన సేవలు అందించాలి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** వివిధ రకాల వైకల్యాలున్న పిల్లల స్థాయికి తగినట్లుగా సులభమైన పద్ధతిలో విద్యను అందిస్తూ, వారి పురోగతికి అవసరమైన ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ సేవలను క్రమం తప్పకుండా అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని స్థానిక ఎంఈఓ గాలప్పతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలోని రికార్డులను సమగ్రంగా పరిశీలించిన డీఈఓ, పిల్లలకు అందిస్తున్న ఫిజియోథెరపీ, ఇతర ప్రత్యేక శిక్షణ తరగతులను వీక్షించారు. అనంతరం కేంద్ర సిబ్బందితో మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలున్న పిల్లలు తమ రోజువారీ పనులను వేరొకరిపై ఆధారపడకుండా స్వయంగా చేసుకునేలా తగిన శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని ఆదేశించారు. కేంద్రంలో అందుతున్న వసతులు, వైద్య సేవలపై అక్కడున్న పిల్లల తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు స్థానిక మండల విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించిన డీఈఓ, మండలంలోని పాఠశాలల నిర్వహణ, విద్యా వ్యవస్థ తీరుతెన్నులపై ఎంఈఓ గాలప్పతో చర్చించి పలు మార్గదర్శకాలను జారీ చేశారు.



## డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని ఎడపల్లి మండల ఐకేపీ ఏపీఎం రాజేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు హేమలత అధ్యక్షతన 18వ మండల మహాజన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం రాజేందర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నియమావళి ప్రకారం మండల మహిళా సమాఖ్య కార్యవర్గాన్ని సభ్యుల ద్వారా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా మహిళలకు బ్యాంక్ రుణాలతో పాటు శ్రీనిధి, గ్రామ సమాఖ్యల ద్వారా సులభంగా రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. నిజమైన అవసరం ఉన్న మహిళలు మాత్రమే ఈ రుణాలను పొంది, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే సమయానికి తిరిగి చెల్లించి సంఘాల బలోపేతానికి సహకరించాలని కోరారు. 2025 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జమ ఖర్చుల వివరాలను సభలో చదివి విన్పించారు. నిజామాబాద్ జిల్లాల్లోనే ఎడపల్లి మండల మహిళా సమాఖ్య, ఐకేపీ ఆర్థికంగా లాభాల బాటలో పయనిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి మహిళా సంఘానికి బ్యాంకు ద్వారా సుమారు రూ. లక్ష నుంచి రూ. రెండు లక్షల వరకు రుణాలు ఇప్పిస్తున్నట్లు తెలిపారు. మహాజన సభ అనంతరం ఎడపల్లి మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి

### మున్సిపల్ కార్యాలయం వద్ద దివ్యాంగుల ధర్నా

**ప్రజాపక్షం/ మావల:** ఆదిలాబాద్‌లోని కేఆర్కేకాలనీ(మావల) డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమదాయంలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ దివ్యాంగులు మున్సిపల్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఆన్‌లైన్ సైట్ ఓపెన్ కాకపోవడంతో కరెంట్ మీటర్లు ఇవ్వడం లేదని, గ్రీవెన్స్‌లో అధికారు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆదేశించినా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.

## వచ్చే నెల 2న 'ఛలో ఎస్‌టి కమిషనరేట్' ముట్టడి

**ప్రజాపక్షం/ నేరడిగొండ:** కుల ధ్రువీకరణ పత్రాల మంజూరులో అధికారులు నిబంధనల పేరుతో లంబాడీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని లంబాడీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 195455 నాటి కాసరా పహాణీలు, పాత దస్తావేజులు అడుగుతూ వేధిస్తున్నారన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెల 2న 'ఛలో ఎస్టీ కమిషనరేట్' ముట్టడికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రతి బంజారా తండా, మండలం నుంచి లంబాడీ సోదర సోదరిమణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## కళాశాలకు స్వంత భవనం నిర్మించాలి :విద్యార్థి సేన

**ప్రజాపక్షం/బాల్కొండ :** మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గత 3 సంవత్సరాలుగా నడుస్తుంది. తరగతులు కూడా నడుస్తున్నాయి కానీ అక్కడ విదాయర్థులకు సరైన తరగతి గదులు లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనల్సి వస్తుందని విద్యార్థి సంఘ నాయకులు వినతిలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని విద్యార్థి సేన మండల అధ్యక్షులు సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో అందజేశారు. 200 కు పైగా అడ్మిషన్లు రాగా తరగతులు లేక విద్యార్థులకు కళాశాలకు అటెండ్ అవ్వటం లేదని మధ్యలోనే ఆగిపోతున్నాయని దాంతో విద్యార్థుల జీవితాలు అక్కడితోనే ఆగిపోతున్నాయని, విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని డిగ్రీ కళాశాల భవనం ఏర్పాటు చేయాల్సిందిగా మనవి భవనం అద్దె ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు వికాస్, శశి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

### ఎల్ఎఫ్ఎల్ అధ్యక్షుడు మల్లారెడ్డి

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని జిల్లా ఎల్ఎఫ్ఎల్ సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని మైత్రి ఫంక్షన్ హాల్‌లో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు మీసాల వినయ్‌కుమార్ పదవీ విరమణ సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. విధి నిర్వహణలో భాగంగా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామంలో ఎంపీపీఎస్ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయునిగా పని చేసి విద్యార్థులు మన్ననలు పొందారని కొనియాడారు. ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వంగరి ప్రదీప్, పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ఆర్మూర్ డిపో డివిజన్ ఇన్‌చార్జి లక్ష్మణ్ పటేల్, జక్రాన్‌పల్లి ఎంఈఓ బెజ్జొరా శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు సుజాత, లింగన్న, సర్పంచ్, ఉపాధ్యాయులు శైలజ, కిరణ్మయి పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** మండల కేద్రంలో సర్పంచ్ బోగ ఆనంద్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండు రోజుల నుండి దోమల నివారణ చర్యలు చేపట్టి గ్రామంలోని అన్ని వీధులలో దోమల నివారణ కోసం ఫాగింగ్ యంత్రంతో పొగ మంచు పిచికారి చేస్తున్నారు. గ్రామంలో ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలోని ప్రజలకు డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా లాంటి జబ్బులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యగా అన్ని వీధులలో అలాగే మురికి కాలులలో ఫాగింగ్ చేస్తూ దోమల నివారణ చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.



## కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్/ రెబ్బెన:** ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై దాడికి ఆదేశించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని యువజన కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు రాపర్తి మురళి, జాదవ్ రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల షాపు మరో చోటుకి

**ప్రజాపక్షం/చెన్నూరు :** చెన్నూరు పట్టణ కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల భవనంలో నిర్వహిస్తున్న ఎరువుల షాపును మరో ప్రాంతానికి తరలించేందుకు నిర్వాహకులు చర్యలు చేపట్టారు. ఎరువుల దుకాణం నుంచి వచ్చే తీవ్ర దుర్వాసనతో విద్యార్థులు పడుతున్న అవస్థలపై ఇటీవల 'ప్రజాపక్షం' దినపత్రికలో ప్రచురితమైన "మైనార్టీ విద్యార్థులకు మోక్షమెప్పుడో" కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది.

## డిజిటల్ పంట నమోదు తప్పనిసరి

### వ్యవసాయ అధికారి రామకృష్ణ

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రామకృష్ణ సూచించారు. మంగళవారం మండలంలోని వంజరి, నందిగూడ గ్రామాల్లో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వేపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏఈవో శ్రీనివాస్, వాలంటీర్ దయానంద్ ద్వారా రైతుల పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు.వంజరి సర్పంచ్ లక్ష్మీ గోపాల్, రైతులు పాల్గొన్నారు.

## ప్రతిభ ఉపకార వేతన పరీక్ష గడువు పొడిగింపు

**ప్రజాపక్షం/జన్నారం:** జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన (ఎన్ఎంఎంఎస్) పరీక్ష దరఖాస్తు గడువును పొడిగించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య తెలిపారు. 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ప్రభుత్వ ఎయిడెడ్, వసతి సౌకర్యం లేని మోడల్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 1వ తేదీలోగా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు రుసుముగా జనరల్, బిసి విద్యార్థులు రూ.100, ఎస్‌సి, ఎస్‌టి, దివ్యాంగ విద్యార్థులు రూ.50 ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సర్పంచులు భుక్య రామచందర్, చప్పిడి రవి, చౌదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఎలకపల్లి, ఎల్లూరు, చేడువాయి గ్రామాలలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలు పచ్చదనంతో కళకళలాడేలా ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలి

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** అడవులు, వన్యప్రాణులను సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలని కంపా సిసిఎఫ్ క్షితిజ ఐఎఫ్ఎస్ పిలుపునిచ్చారు. మంగళవారం సిర్పూర్ (టి) లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం సిర్పూర్ రేంజ్ పరిధిలోని దుబ్బగూడ ప్లాంటేషన్ ను ఆమె పరిశీలించారు. ప్లాంటేషన్ ను విజయవంతం చేసేందుకు కృషి చేసిన అటవీశాఖ సిబ్బందిని అభినందించారు. ప్లాంటేషన్ కు పులిరణస్థలి అని పేరు పెట్టిన విధానాన్ని ప్రశంసిస్తూ, సంబంధిత వివరాలను



సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎఫ్ డిపిటి శాంతారాం ఐఎఫ్ఎస్, ఎఫ్ డిఓ భార్గవ్ కుమార్ ఐఎఫ్ఎస్, డాక్టర్ అప్పయ్య ఎసిఎఫ్, వేణుబాబు ఎసిఎఫ్, ఎఫ్ఆర్ఓలు శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, సర్పంచ్ ఒడ్డేటి నాగమణి, సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పనికో రేటు.. అడిగితే వేధింపులు!

**ప్రజాపక్షం / చెన్నూరు :** పనికో రేటు నిర్ణయించి మహిళా సంఘాల సభ్యులు, రిసోర్స్ పర్సన్ల (ఆర్‌పి) వద్ద భారీ వసూళ్లకు పాల్పడుతున్న టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ (టిఎంసి) నిర్వాకం చెన్నూరులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహిళా సంఘాల సభ్యులను, ఆర్‌పిలను నిరంతరం వేధింపులకు గురిచేస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నాడని ఆరోపిస్తూ పలువురు ఆర్‌పిలు సోమవారం చెన్నూరు పురపాలక కమిషనర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయించేందుకు రూ.500 నుంచి మొదలుకొని వేల రూపాయల వరకు ముడుపులు ఇవ్వాల్సిందేనని టిఎంసి నిబంధనలు పెట్టినట్లు బాధితులు తెలిపారు. ఆర్‌పిలకు సెలవు కావాలన్నా, సంఘాలకు రుణం అందాలన్నా నిర్దిష్ట మొత్తంలో రేట్లు పెట్టి వసూళ్లకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. తనకు ఉన్నతాధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని, తనను ఎవరూ ఏమీ చేయలేరంటూ భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ వ్యవహారంపై స్థానిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా ఇకపై తన తీరు మార్చుకుంటానని సదరు టిఎంసి హామీ ఇచ్చాడని గుర్తుచేశారు. ఇటీవల అప్పటి పురపాలక కమిషనర్ మురళీకృష్ణ బదిలీ కావడంతో తిరిగి పాత పద్ధతిలోనే దౌర్జన్యాలు, వేధింపులు మొదలుపెట్టాడని వాపోయారు. మార్గదర్శనం చేయాల్సిన అధికారి స్థానికంగా ఉండే మహిళా సంఘ సభ్యురాలిని లొంగదీసుకున్నట్లు పురపాలక కార్యాలయంలో తీవ్ర చర్చ నడుస్తోంది. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు సమాచారం ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## రికార్డులు లేవని బిల్లు నిలిపివేత

**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి గ్రామపంచాయతీ నిధుల వినియోగంలో పారదర్శకత లోపించిందని, అవసరమైన రికార్డులు లేకుండా సిద్ధం చేసిన బిల్లుపై సంతకం చేసే ప్రసక్తే లేదని ఉప సర్పంచ్ దీపక్ ముండే స్పష్టం చేశారు. వాంకిడిలోని ఆకిని, మండోకార్‌వాడ, రాంనగర్ ప్రాంతాల్లో చేపట్టిన ఇసుక ఫిల్లింగ్ పనులకు సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.63,600 చెల్లింపునకు ఫైల్ నెం.13/జిపిడబ్ల్యు/202627 ద్వారా బిల్లును రూపొందించారు. అయితే ఈ పనులకు సంబంధించిన గ్రామపంచాయతీ తీర్మానం, వర్క్‌ఆర్డర్, అంచనా పత్రాలు, ఎంబి రికార్డు వంటి కీలక ఆధారాలు లేకపోవడంతో ఉప సర్పంచ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ బిల్లును నిలిపివేశారు. రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీ



లించకుండా చెల్లింపులకు ఆమోదం తెలపడం సాధ్యం కాదని ఆయన తేల్చిచెప్పారు. పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా, రికార్డులన్నీ ఇంట్లో ఉన్నాయని బదులిచ్చినట్లు తెలిసింది. ప్రజాధనం ఖర్చు చేసే ప్రతి పనికి పూర్తి రికార్డులు ఉండాలని, పనులు ఎంతవరకు జరిగాయో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గిరిజన క్రీడాకారిణులు ఎంపిక

### ప్రిన్సిపాల్ అరుణశ్రీ

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఆసిఫాబాద్ గురుకుల కళాశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న ఆసిఫాబాద్ గిరిజన క్రీడా పాఠశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఆసిఫాబాద్ గురుకుల కళాశాలకు చెందిన పి. తిర్రుబాయి (జావెలిన్ త్రో), ఎం. చిన్నుబాయి (600 మీటర్ల మిడిల్ రిలే), ఎం. జాంగుబాయి (జావెలిన్ త్రో, షాట్‌పుట్), ఎస్. శరణ్య (డిస్కస్ త్రో, షాట్‌పుట్) అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. వీరు ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలోని జెఎన్ఎస్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ బి. అరుణశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ కె. అనిత తెలిపారు. జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు కె. లక్ష్మి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గుండం లక్ష్మణ్, కోచ్ విద్యాసాగర్, కళాశాల అధ్యాపక బృందం పాల్గొని క్రీడాకారిణులను అభినందించారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

**ప్రజాపక్షం / పెంచికలపేట్:** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, ఎమ్మెల్సీ దండే విఠల్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మద్రాల రాజన్న అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కమిటీ ఎన్నికల ప్రక్రియపై సమావేశంలో చర్చించారు. కమిటీలో బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తి ఉన్న నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ ఆత్మ కమిటీ చైర్మన్ రామారావు, సర్పంచులు షేక్ ఉస్మాన్, శ్రీనివాస్, మాజీ సర్పంచులు చంద్రమౌళి, సాకారం, మాజీ ఎంపిటిసి దూకుంట రాజన్న, పార్టీ నాయకులు శంకర్ గౌడ్, శేఖర్, చంద్రకాంత్, రాజు, శ్రీనివాస్, ఆశన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి అరవింద్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పుట్టిన రోజు వేడుకలు ఎడపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పలువురు బీజేపీ నాయకులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో ఎడపల్లిలో ఓ పేద కుటుంబానికి బియ్యం నిత్యావసర సరుకులను అందచేశారు. అలాగే జానకంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బిజెపి శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర కిరణ్, వార్డు సభ్యులు వెలమల మురళి, చిక్కెల సృజన్, గుండా శ్రీనివాస్, ఎడపల్లి వార్డు సభ్యులు, కటకం అరుణ్, దండి శంకర్, బర్దిపూర్ విఠల్, భూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పాంచజన్య సంకల్ప మహాసభను విజయవంతం చేయాలి

### టిఆర్ఎస్ నాయకుడు నవీన్ ఆచారి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈనెల 31న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప మహాసభను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నవీన్ ఆచారి పిలుపునిచ్చారు. మంగళవారం ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈ మహా సభకు సంబంధించిన ప్రచార పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. జిల్లా నాయకులు అవంతి రావు, శేఖర్ రాజు, దొంతే నవీన్, కోమరే పాలమరి, సాయి, నిఖిల్, సత్తయ్య గౌడ్, శాల నర్సింలు, జక్కం చిన్న లింగం, పురం భాస్కర్, గుడాల పోతన్న, లింగంగౌడ్ పాల్గొన్నారు.

## పెన్షన్ పెంచుతామని వృద్ధురాలికి బురిడీ

**ప్రజాపక్షం / జన్నారం :** పెన్షన్ పెంచుతామంటూ వృద్ధురాలిని నమ్మించి నగదు, బంగారు కమ్మలతో గుర్తుతెలియని వ్యక్తి పరారైన ఘటన మంగళవారం జన్నారం అంగడిలో జరిగింది. ఎస్ఐ జి. ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. చింతగూడ గ్రామానికి చెందిన లింగంపెల్లి సుశీల అంగడిలో ఉండగా ఓ గుర్తుతెలియని వ్యక్తి ఆమె వద్దకు వచ్చాడు. ఒగారు కమ్మలను తీసుకున్నాడు. అనంతరం ఫోన్ మాట్లాడుతూ అక్కడి నుంచి పరారయ్యాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ.. నిందితుడి అరెస్ట్

**ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ :** పద్మావతి కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ నెల 20న హైదరాబాద్ వెళ్లిన రెడ్డిమల్ల శోభారాణి దంపతులు 24న తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి వెండి గొలుసు, ముడి వెండి, వెండి నాణేలు, బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించి ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు తిమ్మాపూర్ చౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహిస్తూ అనుమానాస్పదంగా కనిపించిన సిరికొండ శంకర్ (38)ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో చోరీ చేసినట్లు నిందితుడు అంగీకరించాడని, చోరీ సొత్తును అమ్మి నగదును వాడుకున్నట్లు ఎస్ఐ జై శ్రీధర్ తెలిపారు. కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## దంపతులపై అడవి పంది దాడి

**ప్రజాపక్షం / వాంకిడి :** పత్తి చేనులో పనులు చేసుకుంటున్న దంపతులపై అడవి పంది దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని గోయగాంలో జరిగింది. గ్రామానికి చెందిన షేక్ యూసుఫ్, ఆయన భార్య షేక్ రజియా చేనులో పనులు చేస్తుండగా అటవీ ప్రాంతం నుంచి వచ్చిన అడవి పంది దాడి చేసింది. ఈ ఘటనలో యూసుఫ్ చేతికి, రజియా కాలికి తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుపక్కల రైతులు పందిని తరిమి, క్షతగాత్రులను వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కోనూర్‌లో ఘనంగా వన మహోత్సవం

**ప్రజాపక్షం / కాసిపేట :** పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా కాసిపేట మండలంలోని కోనూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. భావి తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. సర్పంచ్ పేరం మల్లేష్, ఉపసర్పంచ్ నల్ల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బాబురావు, ఎఫ్ఏ ఉత్తూరి సతీష్, బిఎల్‌పి చుంచు కుమారస్వామి, మినుముల మల్లేష్, అక్కల గురువయ్య, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వ్యాఖ్యల వల్లే ఫారెస్ట్ అధికారిపై దాడి

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** ఎమ్మెల్యే చేసిన బాధ్యతారహిత వ్యాఖ్యల ప్రభావంతోనే కౌటాల మండలం కనికి గ్రామంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌పై దాడి జరిగిందని మాజీ సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జీ రావి శ్రీనివాస్ ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టేలా ఉండటంతో పాటు అధికారుల విధులకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని తెలిపారు. నాయకుల బాధ్యతారహిత మాటల వల్ల అమాయక కార్యకర్తలు కేసుల్లో ఇరుక్కుంటున్నారని పేర్కొన్నారు.

## విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన అవసరం

**ప్రజాపక్షం / దండేపల్లి :** విద్యార్థి దశ నుంచే సమాజంలో చట్టాలు, శాంతిభద్రతలు, పోలీసుల విధులపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని ఎస్ఐ రాజవర్ధన్ పేర్కొన్నారు. దండేపల్లి పోలీస్ స్టేషన్‌లో రాఘవేంద్ర కాకతీయ హైస్కూల్ విద్యార్థులతో మంగళవారం నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపల్ రాయ్ మాథ్యూ, ఇంచార్జి సుధీర్ కుమార్, హరికృష్ణ, రాజన్న, సురేష్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్‌పై పచ్చదనం వెల్లివిరియాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ షాహీన్ సుల్తానా

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ షాహీన్ సుల్తానా పిలుపునిచ్చారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కాగజ్‌నగర్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన కుండీలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**ప్రజాపక్షం / కౌటాల :** రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని తాలూకా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సుంకరి తిరుపతి కోరారు. సంఘ నాయకులు తన్నీరు పోచం, పులిశెట్టి వినోద్, పెద్దపల్లి రాజయ్య, సకినాల సురేష్, కత్తరసాల శంకర్, ఉప్పుల మహేష్ పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** సిర్పూర్(టి) మండల కేంద్రంలో మంగళవారం నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పౌరసరఫరాల దుకాణం నంబర్ 01, 02లలో తహసీల్దార్ రహీముదిన్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు చంద్రశేఖర్, ఇస్మాయిల్ లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ కార్డుల ద్వారా ప్రజాపంపిణీ వ్యవస్థ సేవలు మరింత పారదర్శకంగా, సులభంగా అందుతాయని తెలిపారు. మండలంలోని ఇతర ఆరు రేషన్ దుకాణాల్లోనూ పంపిణీ కొనసాగుతుందని, అర్హులైన వారు సంబంధిత దుకాణాలకు వెళ్లి కార్డులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ సిబ్బంది, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వరికి బదులుగా పందిరి, ఆరుతడి పంటల సాగు మేలు

**ప్రజాపక్షం / హాజీపూర్ :** రైతులు పంటల వైవిధ్యాన్ని పాటిస్తూ మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని మంచిర్యాల ఎడిఏ మామిడి కృష్ణ సూచించారు. హాజీపూర్ మండలం కర్ణామామిడి గ్రామంలోని రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో మంగళవారం వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ చైర్మన్ సింగతి మురళి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎడిఏ మాట్లాడుతూ నీటి వినియోగాన్ని తగ్గిస్తూ ఆయిల్ పామ్, పందిరి కూరగాయలు, పప్పు దినుసులు, ఆరుతడి పంటల సాగు చేయడం ద్వారా రైతులు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. పందిరి కూరగాయల సాగుకు ప్రభుత్వం ఎకరానికి రూ.1 లక్ష వరకు సబ్సిడీ అందిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ రామగిరి బానేష్, మండల వ్యవసాయ అధికారి కృష్ణ, ఉద్యానవన అధికారి సహజ, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గోవింద్‌రావు ఎంపిక



**ప్రజాపక్షం / వాంకిడి :** జిల్లా స్థాయి అండర్16 విభాగం షాట్‌పుట్ పోటీల్లో బంబారా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థి కొర్కెట గోవింద్‌రావు ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న గోవింద్‌రావు ప్రతిభ చాటి విజేతగా నిలిచాడు. ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బెండారే కృష్ణాజీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ చూపి పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి సాధించిన విజయంపై ఉపాధ్యాయులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాడే సంతోష్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు, వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు రాంషా, రామచందర్ పాల్గొన్నారు.

## పర్యావరణ సమతుల్యతకు మొక్కల సంరక్షణ ముఖ్యం

### కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం / మందమర్రి :** మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించి సమతుల్య వాతావరణాన్ని నిర్మించవచ్చని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మందమర్రి మండలం బొక్కల గుట్ట గాంధారి వనంలో మంగళవారం వన మహోత్సవంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. జిల్లాలో 41 లక్షల మొక్కల లక్ష్యానికి గాను 80 శాతం పూర్తి చేశామని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం మందమర్రి ఆర్కే గార్డెన్స్‌లో జరిగిన రెండు పడక గదుల ఇళ్ల లక్కీ డ్రాలో కలెక్టర్ పాల్గొన్నారు. నిరుపేదలకు పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలు లేకుండా డ్రా ద్వారా ఇళ్లను కేటాయిస్తున్నామని తెలిపారు.



డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్లు మురళీకృష్ణ, రాయలింగు, తహసీల్దార్ సతీష్ కుమార్, ఇందిరమ్మ ఇళ్ల పిడి బన్సీలాల్, అధికారులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

### సర్పంచ్ సిడాం రాందాస్

**ప్రజాపక్షం / కాసిపేట :** నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెద్ద చెట్టుగా ఎదిగేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దేవాపూర్ సర్పంచ్ సిడాం రాందాస్ అన్నారు. మంగళవారం మండలంలోని దేవాపూర్ గ్రామ పంచాయతీలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీడను అందించడంతో పాటు వర్షాలు కురవడానికి, భూగర్భ జలాలు పెరగడానికి ఎంతో దోహదపడతాయన్నారు. పచ్చని ప్రకృతితోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షించేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శి కవిత, అటవీ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం / జన్నారం:** రామగుండం కమిషనరేట్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టుల భర్తీకి అందిస్తున్న ఉచిత ఉద్యోగ శిక్షణను గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలని జన్నారం ఎస్ఐ జి. ఉదయ్ కిరణ్ సూచించారు. మంగళవారం మండలంలోని నాయకపుగూడెంలో నిరుద్యోగ యువతీ యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ అభ్యర్థులు రాత పరీక్ష, శారీరక దారుఢ్య పరీక్షలపై దృష్టి సారించి ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలన్నారు.

## పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి

**ప్రజాపక్షం/తానూర్ :** వన మహోత్సవ,పర్యావరణ పరిరక్షణలో భాగంగా మంగళవారం తానూర్ మండలంలోని వడ్గం,హంగిర్గా, గ్రామంలో స్థానిక సర్పంచ్ కదం సుమన్ బాయిగోవిందరావు పటేల్,హంగిర్గ గ్రామ సర్పంచ్ భూమా బాయి,ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం,గ్రామస్తులతో కలిసి సామూహిక మొక్కల పెంపక కార్యక్రమంనుఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్లు వైశాలి,రాజు,పంచాయతీ కార్యదర్శి, భారత్ రెడ్డి,మతిన్, లక్ష్మణ్ అప్ప,మాజీ సర్పంచ్ చక్రధర పటేల్,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మహేష్,వివో సభ్యురాలు వైశాలి,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బిడి వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్‌గా గోవర్ధన్

**ప్రజాపక్షం/బోథ్ :** బీహార్ రాష్ట్రంలోని సమస్తీపూర్ జిల్లాలోని దర్బన్ సారాయి పట్టణంలో రెండు రోజులపాటు జరిగిన ఆలిండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ 13వమహాసభలువిజయవంతంగా ముగిశాయి.ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన గోవర్ధన్ ఆలిండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తెలంగాణ బీడీ కార్మికుల సమస్యలను జాతీయ స్థాయిలోబలంగావిని పించేందుకు తన వంతు కృషి చేస్తానని బి.గోవర్ధన్ తెలిపారు.తనను జాతీయ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఫెడరేషన్ నాయకత్వానికి, దేశవ్యాప్తంగా ఉన్న బీడీ కార్మికుల ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.బి. గోవర్ధన్ ఎన్నిక పట్ల తెలంగాణ బీడీ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## పెన్షన్ దరఖాస్తులకు 31 తుది గడువు

**ప్రజాపక్షం / జన్నారం :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ ప్రక్రియలో భాగంగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31వ తేదీ తుది గడువని పొనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ తెలిపారు. గ్రామంలో అర్హత ఉండి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

**ప్రజాపక్షం / జన్నారం :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎఫ్ఎస్ఓ భగవంత్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని తాళ్లపేట్ గూడ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని కాపాడటంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ అతాహుల్లా, ఎఫ్బీఓ అనిత, బేస్ క్యాంప్ ఎల్లయ్య, అశోక్, నాగేష్ పాల్గొన్నారు.

## అడవి పందుల నివారణపై రైతులకు క్షేత్ర ప్రదర్శన

**ప్రజాపక్షం/జన్నారం :** రైతులు తక్కువ ఖర్చుతో కూడిన శాస్త్రీయ పద్ధతులను పాటించి అడవి పందుల నుంచి పంటలను కాపాడుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. జన్నారం మండలం కలమడుగు గ్రామంలో ఏట్మా ఆధ్వర్యంలో మంగళవారం అడవి పందుల వల్ల పంట నష్టం నివారణపై రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారుమండల వ్యవసాయ అధికారి, ఏఈఓలు దివ్య, అఖిల్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## వాంకిడిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ చునర్కర్ సతీష్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు గుర్నూలే నారాయణ, వార్డు సభ్యులు మండోకర్ తుర్పుబాయ్, ఇటంకర్ రాముతో కలిసి లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** సిర్పూర్(టి) రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో మంగళవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి రైలు నుంచి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు.బల్లార్షా వైపు వెళ్తున్న రైలులో ప్రయాణిస్తున్న 4550 ఏళ్ల వ్యక్తి కిందపడటంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మరణించాడు. మృతుడు "సౌత్ సెంట్రల్ రైల్వే" అని రాసి ఉన్న టీషర్ట్, బూడిద రంగు జీన్స్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని సిర్పూర్(టి) ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. వివరాలు తెలిసిన వారు 9948481902, 8712658596 నంబర్లకు సంప్రదించాలని పోలీసులు కోరారు.

## కనర్గాంను హరిత గ్రామంగా తీర్చిదిద్దుతాం

**ప్రజాపక్షం/వాంకిడి :** కనర్గాం గ్రామ పంచాయతీని ఆదర్శ హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని ఉపసర్పంచ్ దుర్గం జీవన్ పేర్కొన్నారు. వాంకిడి మండలంలోని కనర్గాంలో ఆయన ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. గ్రామస్తులంతా బాధ్యతగా ముందుకొచ్చి మొక్కల పెంపకంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## ఐటిఐలో 3వ దశ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం / జన్నారం :** ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐలు, ఎటిసిల్లో మూడో దశ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు జన్నారం ప్రభుత్వ ఐటిఐ, ఎటిసి కళాశాల ప్రిన్సిపల్ వై. రమేష్ తెలిపారు. మంగళవారం ఆయన కళాశాలలో మాట్లాడారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 29వ తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. గత రెండు దశల్లో దరఖాస్తు చేసుకుని సీటు పొందని విద్యార్థులు నేరుగా వాక్‌ఇన్ ప్రవేశాలకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. ప్రవేశాలకు సంబంధించిన ఇతర పూర్తి వివరాల కోసం జన్నారం ప్రభుత్వ ఐటిఐ, ఎటిసి కళాశాలలో సంప్రదించాలని కోరారు.

# వన మహోత్సవం కార్యక్రమం పర్యావరణ సంరక్షణకు దోహదం

అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ మండలంలోని ఆడెల్లి పోచమ్మ హరితవనంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా భారీ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల,చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ బాసర సర్కిల్ అపర్ణ, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే లతో కలిసి పాల్గొన్నారు. మొక్కలు నాటడానికి కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా ఒక యజ్ఞంలా చేపట్టి భావితరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి జిల్లా ఎస్పీ జానకి షర్మిల : ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చిన్ననాటి నుండే పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. మనం నాటిన మొక్కలు తరతరాలకు ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. విరివిగా మొక్కలు నాటడం వల్ల కాలుష్యాన్ని కూడా తగ్గించిన వారమవుతామని తెలిపారు.మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడితేనే మానవాళికి మనుగడ ఉంటుందని,ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కంకణ బదులు కావాలని తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు మహిళా సంఘాలు భాగస్వామ్యం కావాలని చెప్పారు.

### అటవీ విస్తీర్ణ లక్ష్యం పెంచేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందివ్వాలి

చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ బాసర సర్కిల్ అపర్ణ : అటవీ విస్తీర్ణం పెంచేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని సిసిఎఫ్ బాసర సర్కిల్ అపర్ణ తెలిపారు. భౌగోళికంగా అటవీ ప్రాంతం 33 శాతం ఉండాలని,అప్పుడే పర్యావరణ సమతుల్యత ఉంటుందని అన్నారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంచేందుకు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని రక్షించాలని



కోరారు. పిల్లల పుట్టినరోజులు,వివాహ దినోత్సవాలు,తదితర శుభకార్యాల సందర్భంగా అతిధులకు మొక్కలు బహుమతులుగా ఇవ్వాలన్నారు. జిల్లాలో ఇప్పటికే వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతుందని తెలిపారు.సింగిల్ యూసేజి ప్లాస్టిక్ ను వాడకుండా ఉండి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని వివరించారు.కళాజాత బృందాలు పర్యావరణ పరిరక్షణ, చెట్లు పెంచడం వల్ల కలిగే లాభాలను సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా వివరించారు. అనంతరం అధికారులు,గ్రామస్తులు,ప్రజాప్రతినిధులు,విద్యార్థులు కలిసి భారీగా మొక్కలను నాటారు.

## పారమితలో ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కొత్తపల్లి మండలం పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ సిబిఎస్ఈ పాఠశాలలో ఇటీవల జరిగిన ఎన్నికలలో విజయం సాధించిన విద్యార్థుల ప్రమాణ స్వీకార వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్కూల్ క్యాబినెట్‌లో ఎన్నికైన విద్యార్థులందరూ కేవలం చదువులోనే కాకుండా అద్భుతమైన నాయకత్వ లక్షణాలను అలవరుచుకోవాలని అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వియుయం ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రిన్సిపల్ గోపికృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, పిఈటీలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మద్దికుంటలో వన మహోత్సవం

**ప్రజాపక్షం/మానకొండూర్ :** మానకొండూర్ మండలం మద్దికుంట గ్రామంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఉప సర్పంచ్ చిల్ల శ్రీధర్, జీపీ సెక్రటరీ కవిత, వార్డు సభ్యులు, మహిళా గ్రామస్థులు పాల్గొన్నారు

## ఘనంగా గ్రీన్ డే వేడుకలు

**ప్రజాపక్షం / కొత్తపల్లి :** శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం గ్రీన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకు పచ్చ రంగు దుస్తులు ధరించి పచ్చదనం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొక్కల ప్రాముఖ్యత చెట్లను సంరక్షించాల్సిన అవసరం పరిశుభ్రత పర్యావరణం వల్ల కలిగే ప్రయోజనాలను చిన్నారులకు మాతాజీలు వివరించారు. ఈ సందర్భంగా కోల అన్నారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అలయన్స్ క్లబ్ సభ్యులు పాఠాశాలకు మొక్కలను విరాళంగా అందజేశారు. పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించడంతోపాటు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ మొక్కలను అందజేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

# రైతు బీమాపై స్పష్టతనివ్వని రాష్ట్ర ప్రభుత్వం

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలం కేంద్రంలో మంగళవారం రైతు స్వరాజ వేదిక అధ్యక్షులు సంగెపు బోరన్న మాట్లాడుతూ రైతులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమా గడువు ప్రతి సంవత్సరం ఆగస్టులో భీమా కంపెనీతో ప్రభుత్వం ఒప్పందం చేసుకోవలిసి ఉంటుంది కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆగస్టు 14 అర్ధరాత్రి నుండే రైతు భీమాకు చెల్లించాల్సిన పైకాన్ని చెల్లించక పోవడం మూలంగానే ఈ పది రోజుల్లోనే ఆదిలాబాద్ జిల్లాలో దాదాపుగా 30 మంది వరకు చేనిపోయినారని రైతులు ఇచ్చిన సమాచారాన్ని బట్టి తెలుస్తుంది అని అన్నారు.ఈ ప్రభుత్వం రైతు భీమా పై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండానే రైతు భీమాని అమలు చేయకపోవడం చాలా దురదృష్టకరం అని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి వెన్నెముకల నిలిచిన అత్యంత కీలకమైన రైతు భీమా పతకం అమలుపై నీలినీడలు కమ్ముకున్నాయని అయన అన్నారు.దేశానికీ అన్నం పెట్టె అన్నదాతకి అంతో కొంతో , రైతు అకాల మరణంతో కుటుంబ ఆదాయం ద్వారా ఒక్కసారిగా నిలిచిపోయింది.పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు,అప్పుల భారం అన్ని మీద పడుతాయి.ఇలాంటి



సమయంలో రైతు భీమా పతకం,పరిహారం అండగా ఉంటుందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమా పతకాన్ని అమలు చేయకపోవడం మూలంగనే భీమా పరిహారం రానటువంటిపరిస్థితిదాపూరించింది అని తెలిపారు.మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ నెల 19 వ తారీఖున ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పతకాన్ని అమలుచేయాలనీయొఛీస్తుందని సమాచారం.గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 14 ఆగస్టు 2018 లో తీసుకొచ్చిన రైతు భీమాను ప్రవేశపెట్టిన పతకాని ఇప్పుడు నిర్వీర్యం చేస్తుందని అయన అన్నారు. ఏది ఏమైనా రైతులు చనిపోయిన వారికీ భీమనే వర్తింపచేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

## జాతీయ పసుపు బోర్డు కార్యక్రమంలో కొరిటికల్ పసుపు రైతులు

**ప్రజాపక్షం /మామడ :** మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పసుపు జాతీయ బోర్డు కార్యాలయంలో సుస్వరి మిట్టి అభియాన్ అనే జాతీయ కార్యక్రమంలో భాగంగా పసుపు సాగు చేసే పకృతి వ్యవసాయ రైతులతో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ ప్రతాష్ శుక్ల తో సమావేశం మరియు మార్కెట్ అనుసంధాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మామడ మండలం కొరటికల్ గ్రామానికి చెందిన కొరటికల్ పసుపు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ చైర్మన్ సామల భీమా రెడ్డి, వైస్ చైర్మన్ ఏలూరి రాజ రెడ్డి ,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు దన్నూరి రాజారెడ్డి, కాట్ల ప్రభాకర్ రెడ్డి, దేవోళ్ళ గంగన్నల ఈ సమావేశంలో పాల్గొన్నారు. కొరటికల్ పసుపు రైతు సంఘం తరపున పసుపు సాగు చేస్తున్న 20 ఎకరాల డైరెక్టర్లు పసుపు సాగు యాజమాన్య పద్ధతులు మరియు ఖరీఫ్ సీజన్ నాటికి 100 ఎకరాలకు ప్రకృతి పద్ధతిలో పసుపు సాగు చేయడా




నికి సమావేశంలో ఒప్పందం చేసుకోవడం జరిగింది.తదనంతరం గవర్నర్ మాన్యశ్రీ శివ ప్రతాప్ శుక్లా భూమి ఆరోగ్యంగా ఉండడానికి రైతులందరూ పకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పసుపులో మేలైన దిగుబడులు పొందాలి అంటే జీవామృతం వర్మి కంపోస్ట్ పశువుల ఎరువు వృక్ష సంబంధ కషాయాలు వాడి భూమిని వాతావరణాన్ని కాపాడాలని కొనియాడారు.

## అభివృద్ధి చేసే దమ్ములేకనే బిఆర్ఎస్‌పై అసత్య ఆరోపణలు

మాజీ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్

**ప్రజాపక్షం/గంగాధర :** నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి కుడి కాలువ పనులను బిఆర్ఎస్ పార్టీ అడ్డుకుంటుందని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఆరోపించడాన్ని గంగాధర మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మేచినేని నవీన్ రావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం మధురానగర్‌లో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుడి కాలువ పనులు ఎక్కడ మొదలు పెట్టినారు అడ్డుకున్న సన్నాసులు ఎవరని ప్రశ్నించారు. నారాయణపూర్ నుంచి మొదలుకొని కుడి కాలువ పనులు మొత్తం 98 శాతం పనులు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఒకటే ఒక బాక్స్ కల్వర్టు మినహాయించి పూర్తిస్థాయిలో కుడి కాల్వ పనులు కూడా 17 కి.మీ వరకు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తి చేసుకోవడం జరిగిందని 2 శాతం పనులు మాత్రమే ఆగిపోవడం జరిగిందని ఆ మిగితా రెండు శాతం పనులు పూర్తి చేస్తే మధురా నగర్, వెంకంపల్లి, కురిక్యాల, ఉప్పర మల్యాల, రంగారావుపల్లి, తాడిజెర్రి, కాసారం, గర్షకుర్తి గ్రామాలతో పాటు బోయినపల్లి మండలంలోని నాలుగు గ్రామాలకు కూడా పూర్తిస్థాయి కుడి కాలువ ద్వారా నీళ్లు ఇచ్చుకునే అవకాశం ఉందన్నారు. ఎక్కడ కూడా తట్టెడు మట్టి తీయలేని కాంగ్రెస్ సన్నాసులు తీట్లు తిడుతూ అసత్యపు ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.

## ఎస్‌సి బాయ్స్ హాస్టల్‌ను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్,అధికారుల బృందం

**ప్రజాపక్షం/దిలావర్ పూర్ :** మండల కేంద్రంలో ఎస్సీ బాయ్స్ హాస్టల్‌ను మంగళవారం స్పెషల్ ఆఫీసర్ ఎంపీవో గోవర్ధన్ ,అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా హాస్టల్‌లోని స్టాక్ రిజిస్టర్‌ను, కిచెన్ రూమ్‌ను నిశితంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను, రోజువారీ మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అన్న విషయాన్ని అధికారులు ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అధికారుల బృందం విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుంది. మెనూ ప్రకారం భోజనం అందుతోందా,క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు జరుగుతున్నాయా అని విద్యార్థులను అడగగా, హాస్టల్‌లో అందుతున్న వసతులు,భోజనంపై విద్యార్థులు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్‌తో పాటు హాస్టల్ వార్డెన్ మురళి,ఈవో మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## భీమన్న ఆలయం వద్ద హరితహారం కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్

**ప్రజా పక్షం /దిలావర్ పూర్ :** గ్రామంలో హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్షర అనిల్ కుమార్, ఉప సర్పంచ్ సుఖేష్ పాల్గొని మొక్కలు నాటారు.దిలావర్ పూర్ భీమన్న ఆలయం ఖాళీ ప్రదేశాల్లో వివిధ రకాల మొక్కలను నాటారు.నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అధికారులు సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు హరితహారం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటికి క్రమం తప్పకుండా నీరు పోసి సంరక్షించాలని ప్రజలకు సూచించారు. తెలంగాణలో హరితహారం లక్ష్యం రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచడం.కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ రాణి,ఎంపీఓ గోవర్ధన్, ఏపీవో దివ్య రెడ్డి,ఏపిఎం బోస్,పంచాయతీ కార్యదర్శి,టి ఏ లు, ఎఫ్ ఎ,అధికారులు,వార్డు సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని రక్షిద్దాం

**ప్రజాపక్షం/పెంబి :** మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేపల్లి స్వామి ఎంపీడీవో రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మన అందరిపై ఉందని వారు పేర్కొన్నారు.అలాగే పర్యావరణ రక్షి స్తేనే మన అందరికీ జీవకోటికి మానవ సమాజానికి,మనుగడ ఉంటుందని వారు పేర్కొన్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్క ఒక మొక్క నాటాలని వారు సూచించారు.ఇందులో వారితోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సప్నిల్ రెడ్డి మరియు అటవీశాఖ అధికారులు,ఇతర నాయకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## హరిత గ్రామాలే లక్ష్యంగా వన మహోత్సవం

ఎంపిడివో దమ్మని రాము

**ప్రజాపక్షం / గంగాధర :** హరిత గ్రామాలే లక్ష్యంగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపిడివో దమ్మని రాము అన్నారు. గంగాధర మండలం చర్లపల్లి (ఆర్) గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ ఎట్టెపు కనుకయ్యతో కలిసి ఎంపిడివో రాము మొక్కలు నాటారు. హరితహారంలో భాగంగా గ్రామాన్ని పచ్చగా పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామంలోని ప్రధాన వీధుల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేరెళ్ల అయిలయ్య, ఆర్ఐ రాజు, సర్వేయర్ కుమార్, జేసి సత్యప్రకాశ్, టీవీ ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, గ్రామస్థులుపాల్గొన్నారు.

